నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
శనివారం 09, డిసెంబర్ 2023



# తుమ్మల నాగేశ్వరరావును అత్యధిక మెజారిటీతో గెలిపించిన యాదవ కురుమలకు కృతజ్ఞతలు

**- పొంగులేటి ప్రధాన అనుచరుడు,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్**



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్ )**

ఖమ్మం నియోజకవర్గం లో దాదాపు 45 000 మంది ఉన్న యాదవ కురుమలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి తుమ్మలను అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని, కాంగ్రెస్ పార్టీ హయాంలో నూతనంగా ఏర్పాటు అయిన ప్రభుత్వంలో రాజకీయాలక తీతంగా వర్గాలకతీతంగా సమస్యల్ని పరిష్కరించుకుందామని, పొంగు లేటి ప్రధాన అనుచరుడు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పేర్కొన్నారు.శుక్రవారం ఖమ్మం లోని తుమ్మల క్యాంపు కార్యాలయంలో యాదవ కురుమల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ ఎన్ఎస్ పి స్థలంలో వెయ్యి గజాల లో కమ్యూనిటీ హాలు కట్టిస్తానని , మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని విలీన గ్రామాలకు గొర్రెలకు బదులు పాడి గేదెలు ఇప్పిస్తానని, గొర్రెల మార్కెట్ యార్డును అభివృద్ధి పరుస్తానని వాగ్దానాలు ఇచ్చి మోసం చేశారని అంతేకాకుండా యాదవ కురుమలలో చీలికలు తెచ్చి, నచ్చని వారిపై అక్రమంగా కేసులు పెట్టి దౌర్జన్యంగా జైలుకు పంపించిన ఘనత ఆయనకే దక్కిందని, ఆ పాపం తగిలిందని, కసితో యాదవ కురుమలు ఓడించారని దుయ్యబట్టారు. కుట్రలు కుతంత్రాలు తెలియని మచ్చలేని ప్రజా నాయకుడిగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు కేవలం ప్రజా సంక్షేమం అభివృద్ధిని మాత్రమే కాంక్షిస్తారని, అదేవిధంగా నీతి నిజాయితీలకు మారుపేరైన జిల్లావ్యాప్తంగా మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శీనన్న, తుమ్మలను అఖండ మెజారిటీతో గెలిపించిన మనమంతా,వారి హయాంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యాదవుల, కురుమల సమస్యలను పరిష్కరించుకుందామని, కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో ప్రకటించిందని, తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జాతీయ నాయకులు ఈర్ల వరప్రసాద్, మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, బమ్మిడి శ్రీనివాస్, జోనబో యిన పాపయ్య, సత్తి మోహన్ రావు,అంగడాల నరసింహారావు, దొంత బోయిన ఉపేందర్, చంద్రకాని వెంకన్న, కాలువ నరసింహారావు చంద్రకాని లింగయ్య, బట్ట కోటేశ్వరరావు, మారుతి రామారావు మెరిగల ఉపేందర్, పొదిల పెద్ద పాపారావు , పొదిల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

---

# అప్రజాస్వామిక చర్యలను మానుకోండి

**- ప్రజా తీర్పును గౌరవించండి**

**- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ఇప్పటికైనా అ ప్రజాస్వామిక చర్యలను మానుకోవాలని, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ కోరారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించకుండా కడియం శ్రీహరి లాంటి నేతలు అ ప్రజా స్వామిక పద్ధతిలో మాట్లాడుతున్నారని ఇది సరైనది కాదన్నారు. శుక్రవారం ఈ మేరకు ఓ ప్రకటనను విడుదల చేశారు . తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మెజారిటీ ఇచ్చారని బిఆర్ఎస్ పాలనపై విసుగుచెంది రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకున్నారన్నారు. కానీ వారి అభీష్టాన్ని కాదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు ప్రయత్నిస్తే ప్రజలు సహించబోరని తిరగబడతారన్నారు. దశాబ్ద కాలం పాటు ప్రజల హక్కులను హరించి నిర్బంధాలతో రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ ఏనాడు ప్రజల మనోభావాలను గౌరవించలేదన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ కేవలం తన సొత్తుగా మాత్రమే భావించారు తప్ప మరో ఆలోచన చేయలేదన్నారు. వేలకోట్ల రూపాయల ప్రజాధనం వారి పరిపాలనలో దారి మళ్లిందన్న భావన ప్రజల్లో బలంగా ఉందన్నారు. ఇప్పటికైనా ప్రజల మనోభావాలను గుర్తించకుండా మరోసారి దొడ్డిదారి ప్రయత్నాలు చేస్తే కారు కనుమరుగవుతుందని హెచ్చరించారు.

---

# అధైర్య పడొద్దు అండగా ఉంటాం....లింగాల కమల్ రాజ్

**- గెలిస్తే పొంగిపోయేది లేదు ఓడితే కుంగిపోయేది లేదు గెలుపోటములు రాజకీయాల్లో సహజం**

**- ప్రతి ఓటమి ఒక కొత్త పాఠాన్ని నేర్పుతోంది, - రెట్టింపు ఉత్సాహంతో ప్రజల మధ్యనే ఉంటా**

**- గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు అన్ని విధాల అండగా నిలబడతా**

**- ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా నూతన ప్రభుత్వం పని చేయాలి**

**-నియోజకవర్గస్థాయి ముఖ్య నేతల సమావేశంలో పార్టీ ఇంచార్జ్ , జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, కొండబాల కోటేశ్వరరావు**





**మధిర :సూర్య (మేజర్ న్యూస్)**

బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఎవరు అధైర్య పడొద్దని అందరికీ అండగా నిలబడతామని జడ్పీ చైర్మన్ పార్టీ మధిర నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గస్థాయి పార్టీ ముఖ్య నేతల సమావేశంలో కొండబాల కోటేశ్వరరావు తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో గెలిస్తే పొంగిపోయేది లేదని ఓడితే కృంగిపోయేది లేదని రాజకీయాల్లో గెలుపోటములు సహజమని తెలిపారు. ప్రతి ఓటమి ఒక కొత్త పాఠాన్ని నేర్పుతోందని ఇంకా రెట్టింపు ఉత్సాహంతో ప్రజల మధ్యనే ఉంటానని ఆయన స్పష్టం చేశారు. గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు అన్ని విధాల అండగా నిలబడతామని ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అందేలా నూతన ప్రభుత్వం పని చేయాలన్నారు. ఈ సమావేశంలో ఐదు మండలాల నుండి ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

---

# మొక్కు తీర్చుకునేందుకు భద్రచలానికి వీరాభిమాని పాదయాత్ర



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని,నిజాయితీ నిబద్ధత కలిగిన వైరా నియోజకవర్గ% శీ%లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాలోతు.రాందాస్ నాయక్ గెలిస్తే తప్పకుండా మొక్కులు చెల్లిస్తానని ఓ వీరాభిమాని భద్రాచలం రాముడ్ని మొక్కుకున్నాడు.ఆ కోరిక నెరవేరటంతో ఆ వీరాభిమాని శుక్రవారం భద్రాచలం రామాలయ సన్నిధికి పాదయాత్రగా బయలుదేరాడు. వివరాలు ఇలా ఉన్నాయి.కొణిజర్ల మండలం లోని అన్నవరం గ్రామానికి చెందిన రాయల ఎల్లారావు అనే వ్యక్తి కాంగ్రెస్ పార్టీకి వీరాభిమాని 2017లో పార్టీ గ్రామ అధ్యక్షుడుగా పనిచేశాడు.తెలంగాణ ఏర్పాటు నాటి నుండి టి ఆర్ ఎస్ పార్టీ 10 సమత్సరాలు గా అధికారంలో ఉండటంతో ధైర్యం కోల్పోకుండా కాంగ్రెస్ పార్టీపై ఏమాత్రం ప్రేమ తగ్గకుండా పనిచేస్తూ రేవంత్ రెడ్డి నాయకత్వంలోకాంగ్రెస్ అధికారంలోకి రావాలని వైరా నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాందాస్ నాయక్ గెలవాలని ఆయన వీరాభిమాని రాయల.ఎల్లారావు( ఎల్లయ్య) గత రెండు నెలలుగా మొక్కుకున్నాడు.రాష్టంలో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి,రాందాస్ నాయక్ ఎం ఎల్ ఏ గా అత్యధిక మెజార్టీ ఓట్లు వచ్చి కోరిక ఫలించటంతో ఆయన స్వగ్రామం నుంచి భద్రాచలనికి పాదయాత్ర చేస్తూ వెళుతున్న ఆయనను విలేకరులు పలకరించగా ఈ వివరాలు తెలిపాడు. తన కోరిక నెరవేరిందని అందుకే మొక్కు తీర్చుకునేందుకు పాదయాత్రగా భద్రాచలం బయలుదేరి వెళుతున్నానని తెలిపాడు. రాష్ట్రంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరాడు.అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని అదేవుణ్ణి వేడుకుంటానని తెలిపాడు.

---

# తుఫాను ప్రభావంతో నష్టపోయిన పంటలకు పంట నష్ట పరిహారం ఇవ్వాలి

**-బీజేపీ కిసాన్ మోర్చ చావా కిరణ్ డిమాండ్**



**వైరాసూర్యమేజర్ న్యూస్:-**

ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ పరిధిలోని లాలాపురం గ్రామంలో తుఫాను ప్రభావంతో నష్టపోయిన మిర్చి.వరి పంటలను. బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్ బిజెపి నియోజకవర్గ కన్వీనర్ నెల్లూరు కోటేశ్వరరావు పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైరా నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో రైతులు సాగు చేసిన పంటలు తుఫాను ప్రభావంతో తీవ్రంగా నష్టపోయారని అన్నారు పంటలు నష్టపోయిన రైతుకు ఎకరానికి 25 వేల రూపాయలు నష్టపరిహారం ఇప్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు ఏలే భద్రయ్య సిహెచ్. రామారావు సిపిఐ ఎంఎల్ పార్టీ జిల్లా నాయకులు కంకణాల అర్జున్ రావు పుల్లయ్య రైతులు పాల్గొన్నారు.

# కుట్టు మిషన్ వితరణ



వైరాసూర్యమేజర్ న్యూస్:ు గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షు రాలు ఉంద్రు వరలక్ష్మి అధ్వ ర్యం లో ఈ శుక్రవారము పెళ్ళి రోజు జరుపుకుంటున్న లయన్ జాలా పుల్లారావు మహాలక్ష్మి దంపతుల పెళ్ళి రోజు సందర్భం గా వైరా కి చెందిన సిటిమోరే పద్మలత కు కుట్టు మిషన్ అందించారు. ఈ కార్యక్రమం లో పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ దాతలను అభినందించారు పేద మహిళలను ఆర్థికం గా ఆదుకోవటం లో గ్రేట్ విజన్ క్లబ్ ముందు వుంటది అని తెలిపారు ఈ కార్యక్రమం లో జీయంటి. కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు. ఆర్సీ. లగడపాటి ప్రభాకరరావు జడ్సీ డాక్టర్ శ్రీధర్ గౌడ్ తోటకూర శ్రీకాంత్ గంగవరపు కిషన్ వుయ్యురు రామకృష్ణ కే. గోపి పాల్గొన్నారు

# తుమ్మలకి మంత్రి పదవి పట్ల శుభాకాంక్షలు

## -వేపకుంట్ల కాంగ్రెస్ నాయకులు
## -బండి నాగేశ్వరరావు



**రఘునాథపాలెం సూర్య మేజర్**

న్యూస్ డిసెంబర్ 8 రఘునా థపాలెం మండలం వేపకుంట్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు బండి నాగేశ్వరరావు, అర్వికట్ల సుధీర్ కుమార్, రఘునాథ పాలెం మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు అరవికట్ల ప్రేమ్ కుమార్ తదితరులు హైదరాబాదులోని తుమ్మల నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లాకు మూడు మంత్రి పదవులు రావడం పట్ల మంత్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఖమ్మం జిల్లా అభివృద్ధి పథంలో నడిపించడానికి వీలుగా ఉంటుందని వేపకుంట్ల కాంగ్రెస్ నాయకులు బండి నాగేశ్వరరావు అన్నారు

# దొంగ దొరికేనా...

## -గ్రెస్ కాలేజి విద్యార్థిగా అనుమానం ?



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)...**

పిల్లి పాలుతాగుతూ నన్నెవరు చూడలేదని సామెత ఈ దొంగతనానికి వర్తించలేదు... అవుననే చెప్పవచ్చు. మండలంలోని తనికెళ్ల గ్రామంలోని మెయిన్ రోడ్ సమీపంలో గల మేకల. శ్రీను చంద్రిక ఇంటర్నెట్ సెంటర్ షాప్ లో శుక్రవారం మధ్యాహ్నం సుమారు 1.53 సమయంలో గుర్తుతెలియని ఓ విద్యార్థి దొంగతనం చేస్తున్నట్లు సి సి కెమెరా లో నిక్షిప్తం అయుంది. గ్రెస్ కాలేజి విద్యార్థిగా అనుమానిస్తున్నారు.

# విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్‌కు నిధులు కేటాయించి ఆదుకోవాలి....

## -కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ ప్రభుత్వంలో విశ్వబ్రాహ్మణులకు సముచిత స్థానం కల్పించాలి...
## -రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు, బ్రహ్మంగారి దేవాలయ చైర్మన్ తుమ్మోజు రామమూర్తి



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి డిసెంబర్8) కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో, ప్రభుత్వం విశ్వబ్రాహ్మణల సంక్షేమం కోసం మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్పొరేషన్ కు ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిధులు కేటాయించి వారిని అన్ని విధాల ఆదుకోవాలని విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు తుమ్మోజు రామమూర్తి నూతన ప్రభుత్వానికి విన్నవించారు. శుక్ర వారం మండల కేంద్రంలోని బ్రహ్మంగారి దేవాలయ ప్రాంగణంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించిన అనంతరం అయన మాట్లాడుతూ.. దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ ప్రభుత్వ హయాంలో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ కు నిధులు కేటాయించారని అటుతరాత వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం కార్పొరేషన్ ను పట్టించుకోలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా ఏనుముల రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో నైనా విశ్వ బ్రాహ్మణులకు సముచిత స్థానం కల్పించి కార్పొరేషన్కు నిధులు కేటాయించాలని కోరారు. అనాది నుండి విశ్వకర్మలు అభివృద్ధికి నోచుకోక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని గత ప్రభుత్వాలు విస్మరించడం వల్లనే ఈ పరిస్థితులు దాపూరించాయని ప్రస్తుత ప్రభుత్వమైనా పంచకర్మల కులస్తుల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. తొలుత నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు మంత్రులందరికి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు వేములూరి కోటాచారి, అనంతారపు వెంకటాచారి, అద్దంకి వీరభద్రాచారి, పోలోజు రామాచారి, అనంతోజు లక్ష్మణాచారి, గుండోజు కృష్ణయ్యచారి, కల్లూరి నాగాచారి, తంగేళ్లపల్లి వెంకటేశ్వర చారి, పోలోజు నరసయ్య చారి, మోడీపల్లి వాసు చారి, పోలోజు ఉపేంద్ర చారి, ప్రముఖ టీవీ మెకానిక్ ఉపేంద్రచారి, శ్రీరామోజు రామాచారి, జానకి రామయ్య, మోతుకూరి వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

# నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటా.....

## -ఏ ఒక్కరూ అధైర్య పడకండి....
## -సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర



**కల్లూరు డిసెంబర్08(సూర్య న్యూస్)**

సత్తుపల్లి కేంద్రంగానే పనిచేస్తానని, ప్రజలకు, పార్టీ శ్రేణులకు నిరంతరం అందుబాటులో ఉంటానని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని బొప్పన రామారావు గృహంలో పార్టీ నాయకులు కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏ ఒక్క కార్యకర్త అధైర్య పడవద్దని గెలుపు ఓటములు సహజమని అన్నారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉండి నియోజకవర్గంలో శంకుస్థాపనలు పూర్తి చేసి అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను పూర్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాన్నిదేనని అన్నారు. ఎన్నికల కోడ్ కారణంగా ఆగిపోయిన సంక్షేమ పథకాలను యధావిధిగా కొనసాగించాలని ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి సూచించారు. రాజకీయాలకుతీతంగా అర్హులకు అందించాలన్నారు. కార్యకర్తలు భయాందోళనకు గురి కావద్దన్నారు. నిరంతరం ప్రజలతోనే నా ప్రయాణం కొనసాగుతుందన్నారు. 90 వేల మందికి పైగా నాకు ఓటు వేశారని వారికి అండగా నిలవాల్సిన బాధ్యత నాదేనని ఖచ్చితంగా అండగా ఉంటానని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీని సిద్ధం చేస్తానన్నారు. ఎన్నికల్లో ఓటు వేసిన ప్రజలకు, నన్ను గెలిపించాలని తాపత్రియంతో కృషి చేసిన నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. సుదీర్ఘకాలం సత్తుపల్లి ఎమ్మెల్యేగా ఉన్న తాను పక్షపాత రహితంగా ప్రజలందరికీ అందుబాటులో ఉన్నానని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించానన్నారు. ప్రజలకు ఎల్లవేళలా నా సేవలు అందుతాయనిన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందన్నారు. ప్రజారంజక పాలన అందించాలన్నారు. ఖమ్మం జిల్లా నుంచి మంత్రివర్గంలోకి ముగ్గురికి అవకాశాలు లభించడం అభినంది యమన్నారు. ఉప ముఖ్యమంత్రిగా బట్టి విక్రమార్కు, మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన తుమ్మల నాగేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డిలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాస్వామ్యంలో గెలుపు, ఓటములను హుందాగా తీసుకోవాలని అన్నారు. పదిహేను సంవత్సరాలు ఎమ్మెల్యేగా అధికార పక్షంలో ప్రతిపక్షంలో ఉన్నానన్నారు. రానున్న ఐదు సంవత్సరాలు ప్రతిపక్షంలోనే ఉంటూ సత్తుపల్లి క్షేత్రం గా ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ కల్లూరు మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటికి శుభాకాంక్షలు......

## -జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి.....



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే గా గెలుపొంది, మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి శుక్రవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో మర్యాదపూర్వకం ఖమ్మం జిల్లా కిసా న్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బొల్లెంపల్లి సుధాకర్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు....

# అవగాహనా చైతన్యమే ఎయిడ్స్ నివారణా మార్గం

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

డిసెంబర్ 8 ఖమ్మం నగరం యువత విద్యార్థినీ,విద్యార్థులు అవగాహనా చైతన్యంతో ఎయిడ్స్ నివారణలో కీలక భాగస్వామ్యులుగా వ్యవహరించాలని జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ ఎల్. ప్రవీణ అన్నారు. ఎయిడ్స్ అవగాహనా వారోత్సవాల సందర్భంగా స్థానిక ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. మహమ్మద్ జాఖీరుల్లా అధ్యక్షతన నిర్వహించారు ఈసందర్భంగా డాక్టర్ ప్రవీణ మాట్లాడుతూ విద్యార్థులకు ఎయిడ్స్ వ్యాధి పట్ల తగు సూచనలు చేశారు గ్రామ స్థాయి నుంచి పట్టణాల వరకు విద్యార్థులు తమ వంతు సామాజిక భాధ్యతగా అప్రమత్తతో మెలగాలని సూచించారు అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ మొహమ్మద్ జాఖీరుల్లా మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సామాజిక అవగాహన కార్యక్రమాలలో పాల్గొనాలని చురుకుగా పాల్గొనాలని తెలియచేశారు ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రి న్సిపాల్ డాక్టర్ బి.వి.రెడ్డి, జూవాలజి శాఖాదిపతి డాక్టర్. శ్రీనివాసులు, ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ ఎన్.శ్రీనివాసరావు,రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. వేంకటేశ్వర రావు,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డా.డి.శ్రీనివాసరావు, డా.వై రవివర్ధన్,నాగయ్య,సత్య కుమార్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు అనంతరం ఎయిడ్స్ పై అవగాహన ప్రసంగ పోటీలలో గెలుపొందిన వై.జాహ్నవి, కె.సాత్విక్,ఎ.సుభద్ర లకు ప్రశంసా పత్రాలు మరియు షీల్డు లను అందచేశారు.




# సింగరేణిలో గ్రామంలో అయ్యప్పల నగర సంకీర్తన..

## –ఘనంగా గణపతి హెూమం

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి)లో శిరిడి బాబా ఆలయంలో గణపతి హెూమం ఘనంగా నిర్వహించిన అయ్యప్ప మాలధారులు. అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో నగర సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్పలు మండల దీక్ష ముగింపు దశకు చేరుకున్న తరుణంలో ఆదివారం ఇరుముడి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఇరుముడిని పురష్కరించుకోని నగర సంకీర్తన సాగించారు.ప్రమిద దీపాలతో అయ్యప్ప భజన చేస్తూ కారేపల్లి వీధులను ఊరేగింపు చేశారు. అంతకు ముందు సాయిమందిరంలోని అయ్యప్ప పీఠం స్వాములు గణపతి హెూమంను ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు నాగసాయిశర్మ ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించారు.ఈకార్యక్రమంలో గురుస్వాములు పాలిక సారయ్య, గుగులోత్ రాందాస్ కేతిమళ్ల శ్రీను, తేజావత్ శంకర్,సంగు సాయి,పాలిక శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలను జయప్రదం చేయండి

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్.**



నేడు10-00 గంటలకు కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్త లింగాల క్రాస్ రోడ్ నందు తెలంగాణ రాష్ట్ర ప్రధాత,తెలంగాణ తల్లి సోనియా గాంధీ గారి 78 వ పుట్టినరోజు వేడుకలు నిర్వహించబడును కావున కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామశాఖ అధ్యక్షులు, కార్యదర్శులు, పార్టీ అనుబంధ సంగం నాయకులు, మహిళ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, నాయకులు సకాలంలో విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయగలరని ఆయన అన్నారు

# తుమ్మలకి మంత్రి పదవి పట్ల శుభాకాంక్షలు

## –కోయచలక కాంగ్రెస్ నాయకులు

## –సిహెచ్. పూర్ణచంద్రరావు



**రఘునాథపాలెం సూర్య మేజర్**

న్యూస్ డిసెంబర్ 8 రఘునాథపాలెం మండలం కోయచలక గ్రామ కాంగ్రెస్ నాయకులు ఉప సర్పంచ్ చెరుకూరి పూర్ణచంద్రరావు హైదరాబాదులోని తుమ్మల నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లాకు మూడు మంత్రి పదవులు రావడం పట్ల మంత్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఖమ్మం జిల్లా అభివృద్ధి పథంలో నడిపించడానికి వీలుగా ఉంటుందని కోయచలక కాంగ్రెస్ నాయకులు పూర్ణచంద్రరావు అన్నారు ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ ఎం.హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకూరి సీతారాములు, మాదంశెట్టి సీతారాములు, మాదాసు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని మంత్రి తుమ్మల కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# నెరవేరిన వీరాభిమాని కోరిక పాదయాత్రగా భద్రాచలం



**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ఓ వీరాభిమాని భద్రాచలం రాముడ్ని మొక్కుకున్నాడు. ఆ కోరిక నెరవేరటంతో ఆ వీరాభిమాని భద్రాచలం రామాలయానికి పాదయాత్రగా బయలుదేరాడు. వివరాలు ఇలా ఉన్నాయి. కొనిజర్ల మండలం అన్నవరం గ్రామానికి చెందిన రాయల ఎల్లారావు అనే వ్యక్తి ఆ గ్రామానికి 2017లో పార్టీ గ్రామ అధ్యక్షుడుగా పనిచేశాడు. వైరా నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చేసి గెలుపొందిన రాందాస్ కు ఆయన సుపరిచితుడు. వైరాలో రాందాస్ నాయక్ గెలవాలని, రేవంత్ రెడ్డి గెలిచి ముఖ్యమంత్రి కావాలని, భద్రాచలం రాముడ్ని వేడుకున్నాడు మొక్కుకున్నాడు. ఆయన కోరిక ఫలించటంతో శుక్రవారం ఆయన స్వగ్రామం నుంచి భద్రాచలనికి పాదయాత్రగా బయలుదేరాడు. ఏన్కూరు మీదుగా వెళుతున్న ఆయనను విలేకరులు పలకరించగా ఈ వివరాలు తెలిపాడు. తన కోరిక నెరవేరిందని అందుకే మొక్కు తీర్చుకునేందుకు పాదయాత్రగా భద్రాచలం బయలుదేరి వెళుతున్నానని తెలిపాడు. రాష్ట్రంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరాడు.

# సూర్య పత్రిక కథనానికి స్పందన

## –తెరుచుకున్న ఆర్టీసీ బస్టాండ్ బాత్రూం తలుపులు





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

గత మూడు రోజులుగా వియ్యం బంజర ఆర్టీసీ బస్టాండ్ బాత్రూములు మూతబడి తోటాయిలెట్ కి వెళ్లేందుకు ప్రయాణికులు తీవ్ర అవస్థలకు గురయ్యారు. మోటారు చెడిపోయిందని బాత్రూంలకు తాళాలు వేసి ఉండడంతో ముఖ్యంగా మహిళ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ప్రయాణికుల అవస్థలు తెలుసుకున్న సూర్య దినపత్రిక ఈ సమస్యపై సూర్య పత్రికలో వార్త ప్రచురించడంతో సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి వెంటనే స్పందించి మోటారుకి మరమ్మతులు చేపట్టాల్సిందిగా ఆదేశించడంతో సదురు టాయిలెట్ కాంట్రాక్టర్ మోటారు మరమ్మత్తులు చేయించి బాత్ రూమ్ కి తాళాలు తెరిచారు. ప్రజా సమస్యలపై వార్తలు ప్రచురిస్తున్న సూర్య దినపత్రికకు స్థానికులు, ప్రయాణికులు కృతజ్ఞతలు తెలిపారు. సమస్యపై స్పందించిన ఆర్టీసీ అధికారులకు ప్రయాణికులు ధన్యవాదాలు తెలియజేశారు.

# దటీజ్ "తుమ్మల"



## -ఆయనే ఒక లెజెండ్
## -అభివృద్ధికి ఆయనే కేరాఫ్ అడ్రస్





**తల్లాడ సూర్య మేజర్ న్యూస్ :-**

ఆయన ఇనుములాంటోడు కాల్చితే ఖడ్గం అవుతాడు. ఆయన ఒక సంచలనం. ఆయన ఒక ప్రయోగాల తాపసి.మాటల మనిషి కాదు అతను,ఆయన పేరు ఒక బ్రాండ్,ఆయనంటేనే ఒక చరిత్ర,ఆయనంటే జిల్లా ప్రజల్లో ఒక నమ్మకం,పల్లెలు అయిన- పట్టణమైన,వాగైన-వంకైనా, కలవర్టుల నుండి పవర్ ప్రాజెక్టవరకు,గల్లి రోడ్ల నుండి జాతీయ రహదారుల వరకు, చెక్ డ్యాం ల నుండి సాగునీటి ప్రాజెక్టుల వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆయన చేసిన అభివృద్ధి సజీవం.నందమూరి తారకరామారావు హయం నుండి కల్వకుంట్ల చంద్రశేఖరావు జమాన దాకా తాను నమ్మిన సిద్ధాంతం,ఇచ్చిన మాట కోసం నిజాయితీయే ప్రాణంగా, నిబద్ధతే ఆయుధంగా, రాజకీయం చేస్తున్న అభినవ సిద్ధాంతకర్త ఆయన. నాటి జలగం ప్రసాద్ నుంచి నేటి పువ్వాడ వరకు అతనిని ఎవరైతే ఓడించారో వారందరిపై విజయం సాధించిన నేత తుమ్మల.ఆయన్ని ఓడించాలంటే ఇంట బయట ఏకం కావాలి.ఎన్నో అక్రమమార్గాలు ఎంచుకోవాలి.కానీ ఆయన గెలవాలంటే మాత్రం ప్రజా బలంతో పాటు ఆయన చేసిన అభివృద్ధి చాలు.అభివృద్ధి నీ అడ్రస్ ఎక్కడ అంటే ఆయన గుండెను చూపెడుతుంది.అవినీతి నీ పయనం ఏటూ అని అడిగితే ఆయన లేని,రాని చోటు ఏదైనా ఉంటే చెప్పమంటుంది.స్వార్థం ఆయన గడప తొక్కాలంటే భయపడుతుంది. అక్రమాలు ఆయన పేరు వింటేనే ఆమడ దూరం నుంచే పరిగెత్తు తాయి.ఆయన పాలనలో కమిషన్లు ఊసు ఉండదు.తను తప్పు చేయడు, తన చుట్టూ ఉండే వారికి ఆ అవకాశం కూడా కల్పించడు.నాలుగు దశాబ్దాల ఆయన రాజకీయ జీవితం ఒక తెరిచిన పుస్తకం.జిల్లాలో తలపండిన కొంతమంది కమ్యూనిస్టు నేతలు సైతం ఆయన సహనానికి సలాం చేస్తారు.రైతులకు ఆయన అంటే ప్రాణం.పార్టీలకతీతంగా ప్రజలు మెచ్చిన ప్రజా నాయకుడు ఆయన.ఒక్క మాటలో చెప్పాలంటే నేటి రాజకీయ వ్యవస్థలో ఆయనొక లెజెండరీ లీడర్.ఆయనే నూతన ఖమ్మం రూపశిల్పి,అపర భగీరథుడు, అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.ఆర్థిక సంబంధాలతో కూడిన నేటి రాజకీయ వ్యవస్థలో అభివృద్ధినే తన ఆయుధంగా చేసుకుని నాలుగు దశబ్దాల ఆయన రాజకీయ జీవితంలో అవినీతి మచ్చ అంటూ మచ్చుకైనా లేకుండా,తనకు రాజకీయ ప్రసాదాన్ని అందించిన పార్టీని ఒంటి చేత్తో మూడు దశాబ్దాల పాటు నడిపించిన రాజకీయ దురంధరుడు తుమ్మల నాగేశ్వరరావు.జనమే తన బలంగా,అభివృద్ధినే తనకు అలంకరణంగా చేసుకొని ముందుకు సాగుతూ కంటి చూపుతో రాష్ట్ర రాజకీయాలను శాసించిన నాయకుడు తుమ్మల నాగేశ్వరరావు.కమ్యూనిస్టు పార్టీలు బలంగా ఉన్న రోజుల్లోనే విప్లవ సంఘాలు వీరవిహారం చేసినా మంత్రిగా ఉండి కూడా తన రాజనీతిజ్ఞతతో ఇతర పార్టీ నేతలకు స్వేచ్ఛను ఇచ్చిన నేత తుమ్మల నాగేశ్వరరావు.దశాబ్దాల తరబడి కరువుతో అల్లాడుతు ఎటు చూసినా బీడు బారిన భూములు,ఎండిన చెరువులతో పట్టేడు అన్నం కాదు కదా కనీసం పశుగ్రాసం కూడా కరువైన రోజుల్లో ఎన్నో అవాంతరాలను సైతం ఎదుర్కొని బేతుపల్లి మిగులు జలాలను ఎన్టీఆర్ కెనాల్ ద్వారా సుమారు 56 చెరువులకు నీళ్లు అందించి అన్నదాతలకు ఆకలి తీర్చిన నేత తుమ్మల.మారుమూల గ్రామాలకు సైతం రోడ్లు నిర్మాణం చేసినవాడు,కరెంటు తెచ్చినవాడు, ప్రతి ఊర్లో బడి,పశువులకు దావకాన, రైతుల కోసం గోడౌన్లు కట్టించిన వాడు తుమ్మల నాగేశ్వరరావు.నాటి నుండి నేటి వరకు అభివృద్ధి విషయంలో తుమ్మల పేరు లేని శిలాఫలకం లేని గ్రామం లేదు. అభివృద్ధి అంటే తుమ్మల,తుమ్మల అంటే అభివృద్ధి.అటువంటి తుమ్మలపై నేడు కొంతమంది నాయకులు అవ్వకులు,చివాకుల పేలుతు న్నారు.చెరిపితే చెరిగేది కాదు చరిత్ర.చరిత్ర తెలుసుకోవాలన్న,తుమ్మల చేసిన అభివృద్ధి తెలియాలి అన్న నీవు నడిచే రోడ్డునడగు, నీ పంట పొలంలో పారే నీళ్లనడుగు,నీ ఇంట్లో ప్రసరించే విద్యుత్తు వెలుగులను అడుగు,నీకు జన్మనిచ్చిన తల్లిదండ్రులను అడుగు,నీకు విద్య నేర్పిన పంతులను అడుగు ఆయన చేసిన అభివృద్ధి ఏంటో తెలుస్తుంది. నేడు కొంతమంది రాజకీయ నాయకుల లెక్క ఆయన ఆరోజే ఆలోచించి రాజకీయం చేసి ఉంటే,జిల్లాలో ఇంతమంది నాయకులు పుట్టుకొచ్చేవారా? ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని పాలించిన జలగం వెంగళరావు నియోజకవర్గంలో పుట్టి, స్వతహాగా కష్టపడి పైకి వచ్చి, నీతిగా నిజాయితీగా అభివృద్ధి తన లక్ష్యంగా భావించి ముందుకెళ్తాడు కాబట్టి పాలేరు ప్రజల మూడు దశాబ్దాల కలైన భక్త రామదాసుని 9 నెలల్లో పూర్తిచేసి రైతుల పంట పొలాలకు నీరు అందించిన ఘనత తుమ్మలది. అప్పటివరకు సుమారు 15 లక్షలు రూపాయలు విలువ చేసే ఎకరం భూమి విలువ ఆయన రాకతో రెండు నుంచి మూడు ఇంతలు పెరిగింది.కష్టం వచ్చినప్పుడు కంటికి కనిపించి కవర్లు అందించే నాయకుడు కాదు అతను,బావితరాల భవిష్యత్తుకు భరోసా కల్పించిన నేత అతను.ఎవరెస్ట్ లాంటి మహోన్నత శిఖరం ముందు గాలివాటంగా వచ్చిన గడ్డిపరకలు ఎదురు నిలబడి పరిహాసం చేసినట్టు,నేడు కొంతమంది లీడర్లు తుమ్మలను తక్కువ చేయాలనుకుంటే ప్రజలే వారిని కాలగర్భంలో కలిపేస్తారు.గెలిచినోడిదే చరిత్ర అని చెప్పుకుంటే చరిత్ర క్షమించదు.ప్రజలు మరవరు. పదవులు అనేవి ప్రజా సేవ కోసం తప్ప,ఆడంబరాల కోసం కాదని తన చేతల్లో చూపించిన తుమ్మలను నీవే రావాలి.. నీవే మాకు కావాలి అని ప్రజలు కోరుకుని తిరుగులేని మెజార్టీనీ అందించారు.దటీజ్ తుమ్మల.

## రాములోరి దీవెనలో తుమ్మల





**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్:-**

తెలంగాణ రాష్ట్ర సీనియర్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం తెలంగాణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచల సీతారామ చంద్రస్వామి దీవెనలు అందు కున్నారు. వివరాల్లోకెళ్తే తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ పాలకవర్గంలో మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన అభివృద్ధి ప్రదాత సీనియర్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు భద్రాచలంలోని సీతారామ చంద్రస్వామి దేవస్థాన పేద పండితులు హైదరాబాద్ చేరుకొని స్వామివారి దీవెనలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, నూతనంగా ఏర్పడిన ప్రజా పాలనలో ప్రజలు సుఖశాంతులతో జీవన కొనసాగించాలని,తుమ్మల ఆయురారోగ్యాలతో రాష్ట్ర అభివృద్ధిలో తనవంతు పాత్రను సమర్ధవంతంగా నిర్వహించాలని దీవించారు.

## ఎక్సైజ్ శాఖ ఆకస్మిక తనిఖీలు

### - 400 గ్రాముల గంజాయి స్వాధీనం





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**


సత్తుపల్లి ఎక్సైజ్ శాఖ అధికారులు వియం బంజర్ బస్టాండ్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎక్సైజ్ శాఖ సిఐ రాజశేఖర్ ఆదేశాలతో ఈఎస్ఐ అల్లూరి సీతారామరాజ ఆధ్వర్యంలో తన సిబ్బందితో వియం బంజర్ బస్టాండ్ లో భద్రాచలం నుండి విజయవాడ వైపు వెళ్ళు బస్సులను తనిఖీ చేశారు. బస్టాండ్ ఆవరణంలో బెంచ్ పై అనుమానాస్పదంగా కనిపించిన బ్యాగ్ ని గుర్తించి తనిఖీ చేయగా బ్యాగులో 400 గ్రాముల ఎండు గాంజాని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. బస్సులో అనుమానాస్పద వ్యక్తుల బ్యాగులను తనిఖీ చేసారు. ఈ తనిఖీలలో హెచ్ సి నాగరాజు, హెచ్ సి విల్సన్ సురేష్,ఈసీశ్రీనివాసరావు,కోర్టుశ్రీనివాస్,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.




ప్రజా భవన్ వద్ద ప్రజా దర్బార్ !
నేరుగా ప్రజాసమస్యలు తెలుసుకొని పాలనా చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం !
పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంత్రివర్యులు

## కార్తీక మాస కోటి దీపోత్సవం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**





పెనుబల్లి కోదండ రామస్వామి ఆలయంలో కార్తీకమాసం పురస్కరించుకొని కోటి దీప మహోత్సవాన్ని వైభోగవేతంగా నిర్వహించారు. రామాలయ పూజారి శ్రీర ఒగం శ్రీనివాసాచారి ఆధ్వర్యంలో వందలా దిగా భక్తులు పాల్గొని కోటి దీపాలను వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోదండరామ స్వామిని, ప్రత్యేక శివలిం గానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులు తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.


ప్రమాణ స్వీకార మహోత్సవ
శుభాకాంక్షలు
పినపాక నియోజకవర్గ శాసన సభ్యులుగా
నేడు ప్రమాణ స్వీకారం చేస్తున్న
పాయం వెంకటేశ్వర్లు గారికి
ఇవే మా హార్ధిక శుభాకాంక్షలు
పాయం వెంకటేశ్వర్లు
పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు
తుళ్ళూరి బ్రహ్మయ్య
కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు
ముత్తినేని సుజాత
ఎంపిపి - అశ్వాపురం మండలం


ప్రమాణ స్వీకార మహోత్సవ శుభాకాంక్షలు
ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యులుగా నేడు ప్రమాణ స్వీకారం చేస్తున్న
కోరం కనకయ్య గారికి
ఇవే మా హార్ధిక శుభాకాంక్షలు
దమ్మలపాటి వెంకటేశ్వరరావు
కాంగ్రెస్ పార్టీ నాయకులు,
మున్సిపల్ చైర్మన్
కోరం కనకయ్య
ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యులు
మడుగు సాంబమూర్తి
కాంగ్రెస్ పార్టీ నాయకులు
పింగళి నరేష్
పట్టణ కాంగ్రెస్ నాయకులు
బత్తుల వెంకటనారాయణ
ఐఎన్టియుసి జిల్లా నాయకులు
గాలిపెల్లి స్వరూప
పట్టణ కాంగ్రెస్ అధ్యక్షురాలు
బత్తుల చెంచమ్మ
పట్టణ మహిళా సంఘం
ఉపాధ్యక్షురాలు
మేదిరి నిర్మల
పట్టణ కాంగ్రెస్
మహిళా నాయకురాలు
ఎండి ఖాజ
లలితాపురం గ్రామ,
కాంగ్రెస్ పార్టీ నాయకులు
గూడ బాబురావు
ఐఎన్టియుసి
సీనియర్ నాయకులు
దొడ్డ దానియల్
కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు
కొండూరి చిన్న
ఐఎన్టియుసి
సెంట్రల్ జనరల్ సెక్రటరీ
ఎం.డి ఇబ్రహీం
అఖిల భారతపంచాయితీ పరిషత్,
ఇల్లందు నియోజకవర్గం చైర్మన్


ప్రమాణ స్వీకార మహోత్సవ
శుభాకాంక్షలు
నేడు మొదటిసారిగా నూతన వైరా
నియోజకవర్గ శాసనసభ్యులుగా
ప్రమాణ స్వీకారం చేయబోతున్న
మాలోత్ రాందాస్ నాయక్ గారికి
హార్థిక శుభాకాంక్షలు
సయ్యద్ అన్వర్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ జిల్లా నాయకులు


ప్రమాణ స్వీకార మహోత్సవ
శుభాకాంక్షలు
నేడు మొదటిసారిగా నూతన వైరా
నియోజకవర్గ శాసనసభ్యులుగా
ప్రమాణ స్వీకారం చేయబోతున్న
మాలోత్ రాందాస్ నాయక్ గారికి
హార్థిక శుభాకాంక్షలు
ఏదునూరు శ్రీనివాసరావు, కాంగ్రెస్ వైరా మండల నాయకులు


ప్రమాణ స్వీకార మహోత్సవ
శుభాకాంక్షలు
నేడు మొదటిసారిగా నూతన వైరా
నియోజకవర్గ శాసనసభ్యులుగా
ప్రమాణ స్వీకారం చేయబోతున్న
మాలోత్ రాందాస్ నాయక్ గారికి
హార్థిక శుభాకాంక్షలు
పమ్మి అశోక్, వైరా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు


ప్రమాణ స్వీకార మహోత్సవ
శుభాకాంక్షలు
సత్తుపల్లి నియోజకవర్గం తొలి
ఎమ్మెల్యేగా నేడు ప్రమాణ స్వీకారం చేస్తున్న
డా॥ మట్టా రాగమయి గారికి
హార్థిక శుభాకాంక్షలు
రాయల మయూరి - శ్రీకాంత్


శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ గారికి
శుభాకాంక్షలు
కమల్ మిత్ర మోటార్స్


(అమ్ములు)

# బిఆర్ఎస్ నేతల దళిత బంధు దందా...?

- దళిత బంధు ఇప్పిస్తానని బిఆర్ఎస్ "లీడర్" వసూలు...?
- ఆ అధ్యక్షుడు ఇంటిని చుట్టుముట్టనున్నారని వినికిడి...?
- లబ్ధిదారులను వంచించిన బాస్ దృష్టికి రాలేదా...?
- లీడర్ కామ్ గా మఖాం మార్చేనా...?



**పినపాక,సూర్య (మేజర్ న్యూస )**–దళితులను ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో దళిత బంధు పథకాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టింది.లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత ఉండాలని నిబంధనలు పెట్టింది.అందుకు విరుద్ధంగా పినపాక మండలంలో ఆర్థికంగా స్థిరపడి, స్థిరాస్తి కలిగిన కొందరు దళిత నేతలకు కమిషన్లు తీసుకుని దళిత బంధు పథకానికి అర్హులుగా బిఆర్ఎస్ నాయకుల దారి సుగమం చేశారు. పినపాక మండలంలో మొదటి విడత 12 మందికి దళిత బందు పథకం రెండున్నర లక్షల పైగా నేతలకు ఖర్చు చేస్తే వరించిందని సమాచారం.అలాగే రెండవ విడతలో 116 మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఇదే అదునుగా లబ్ధిదారుల ఎంపికలు స్థానిక చోట మోట చిల్లర లీడర్లు లబ్ధిదారులను ఎంపిక చేసే క్రమంలో ఒక్కొక్కరి నుండి సుమారు 50 వేల రూపాయలు పైగా తీసుకొని ప్రస్తుత పరిస్థితిలో మొహం చాటేసారని దళిత బంధు పథకం కోసం డబ్బులు చెల్లించిన లబ్ధిదారులు ఆ లీడర్ పై పోలీసు అధికారులకు ఫిర్యాదు చేయనున్నారని మండల వ్యాప్తంగా విస్తృత చర్చ నడుస్తోంది.మిషన్ భగీరథను నిండా ముంచిన ఈ కోతల రాయుడు, దళిత బంధు ఇప్పిస్తానని చేసిన దగా సిట్టింగ్ ఎమ్మెల్యే ఓటమికి ప్రధాన కారణంగా తెలుస్తోంది.ఇంత జరిగిన బాస్ కి తెలియదా... తెలిసిన మౌనంగా ఉన్నారా అని లబ్ధిదారులు అంటున్నారు. దళిత బంధు ఇప్పిస్తానని మాయమాటలు చెప్పి తమ దగ్గర ముందే డబ్బులు తీసుకున్న ఆ లీడర్ ను నడిరోడ్డుపై నిలబెట్టి ప్రశ్నిస్తామని పేరు చెప్పడానికి ఇష్టపడని ఒక లబ్ధిదారుడు పత్రిక ముఖంగా కన్నీటి పర్యంతమయ్యాడు. రెక్కాడితే గాని డొక్క నిండని తమకు దళిత బంధు ఇప్పిస్తామన ఒకటికి పది సార్లు మా వెంటపడి తనకు ఉన్న అరకరం పొలం కుదరపెట్టి 50వేల రూపాయల డబ్బులు వారి చేతిలో పెట్టానని ప్రస్తుత పరిస్థితిలో వారు స్పందించడం లేదని అన్నారు.మా దగ్గర తీసుకున్న డబ్బులను నియోజకవర్గ బాస్ కి పంపించామని అహంకార పురితంగా సమాధానం చెప్పారని తెలిపారు .తనలాంటి బాధితులు అందరూ కలిసి కూడా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తున్నామని, పేదోళ్ల పొట్ట కొట్టే ఇటువంటి దుర్మార్గులకు తగిన శిక్ష పడి కటకటాల వెనక్కి వెళ్లే దాకా ఊరుకోమని ఆవేశంతో అన్నారు.

## తుఫాను వలన నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)మిచౌంగ్ తుఫాను వలన నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు డి పున్నం చంద్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాను ఎడతరుపు లేకుండా కురిసిన వర్షం వలన రైతాంగం పండించిన మిర్చి పంట, వరి ధాన్యం, పత్తి పంట నీట మునిగి తీరని నష్టాన్ని మిగిల్చిందన్నారు.మిర్చి తోటలు మొత్తం నేలకు పడిపోయి చనిపోతున్నాయని ఆయన తెలిపారు. అంతేకాకుండా కోతకు వచ్చిన వరి ధాన్యం తడిసి మొలకెత్తడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. రైతులు పంటల పెట్టుబడుల కోసం కోట్లాది రూపాయలు అప్పులు చేసి వ్యవసాయానికి పెట్టుబడులు పెట్టి సాగు చేసుకుని పంట చేతికొచ్చే సమయానికి తుఫాను రూపంలో అకాల వర్షం రైతాంగాన్ని తీవ్రంగా నష్టపరిచిందని తెలిపారు. దేశానికి వెన్నుముకైనా రైతు తీవ్రంగా నష్టపోతే వారిని ఆదుకునేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రావాలన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి వ్యవసాయ శాఖ అధికారులతో తుఫాను వలన నష్టపోయిన రైతులు వివరాలను స్వీకరించి ప్రభుత్వానికి నివేదికను అందించి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించేందుకు కృషి చేయాలని ఆయన తెలిపారు.

# విప్లవాల పురిటి గడ్డ ఇల్లందు లో సడలిన పిడికిలి







**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్).**

294 అసెంబ్లీ స్థానాలు ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఏకైక ఎర్రజెండా ఎత్తిన నక్సలైట్ ప్రజా ప్రతినిధి నిరంతరయంగా 5 సార్లు ఇల్లందు నియోజకవర్గ విప్లవ పార్టీ ప్రజానాయకుడుగా శాసనసభ్యుడుగా పనిచేసిన గుమ్మడి నరసయ్య వారసత్వంగా విద్యాధికురాలు ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ గా పని చేస్తున్న గుమ్మడిన అనురాధ స్వతంత్ర అభ్యర్థిగా ఇల్లందు నియోజకవర్గ ప్రజల ముందుకు వచ్చింది. ప్రజా పందా పార్టీ నాయకత్వం అంతా ఆమె తరపున ప్రచారం చేశారు.మద్దతుగా నిలబడ్డారు. ఓట్లు వేయాల్సిందిగా అభ్యర్థించారు. అయినా ప్రజల స్పందన కనపడలేదు . ఉమ్మడి విప్లవ న్యూ డెమోక్రసీ పార్టీ తరపున గుమ్మడి నరసయ్య రాష్ట్రంలోనే ఐదు సార్లు ఇల్లందు శాసనసభ్యుడుగా గెలిచి పని చేయడం మామూలు విషయము కాదు. గుమ్మడి నరసయ్య అంటే రాష్ట్రంలోనే ఏకైక నక్సలైట్ ఎమ్మెల్యేగా గుర్తించబడ్డాడు. రాష్ట్రంలో ఎక్కడో మారుమూల లో వున్న పూర్తిగా వెనుకబడిన గిరిజన ప్రాంతమైన ఇల్లందు కు సైతం పేరు వచ్చింది. విప్లవ పార్టీ అభ్యర్థి ఎలా ఉండాలో అలాగే ప్రవర్తించాడు. ఐదు సార్లు అసెంబ్లీకి వెళ్లినప్పటికీ ఆడంబరాలకు పోకుండా ఆస్తిపాస్తులు సంపాదించుకోకుండా పార్టీ గీతను దాటకుండా ఎమ్మెల్యేగా ప్రభుత్వం ఇచ్చిన ప్రతి సౌకర్యాన్ని జీతాన్ని, పార్టీకి ఉపయోగించి సాదాసీదా ప్రజా జీవనాన్ని నిరాడంబరత్వాన్ని గడుపుతూ జీవించాడు. ప్రజల సమస్యలపై పార్టీ శ్రేణుల నాయకులతొ ముందుండి పోరాడాడు. కమ్యూనిస్టు శాసనసభ్యుడు అంటే ఇలానే ఉండాలనే నేటి సమాజానికి మార్గ మార్గదర్శకంగా నిలుస్తూ ఆచరించి చూపాడు గుమ్మడి నరసయ్య. ఆయన బిడ్డగా వారసత్వంగా స్వతంత్ర అభ్యర్థిగా ఇల్లందు నియోజకవర్గ ప్రజల ముందుకు వచ్చినప్పటికీ ప్రజలు ఆదరించకపోవడం ప్రజల నైజానికి అద్దం పడుతుంది. విప్లవ న్యూ డెమోక్రసీ పార్టీ సారధులైన ఆవునూరు మధు, సాదినేని వెంకటేశ్వర్ల సారధ్యంలో పనిచేస్తున్న రెండు విప్లవ పార్టీలైన న్యూ డెమోక్రసీ అభ్యర్థిగా మాణిక్యారం సర్పంచ్ గా దాదాపు మూడు నాలుగు సార్లు సర్పంచ్ గా పనిచేసి నిరాడంబర జీవితాన్ని గడుపుతూ ప్రజల మెప్పు పొందిన మోకాళ్ళ కృష్ణను అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా పోటీలో నిలబెట్టారు . ఆవునూరు మధు సాదినేని వెంకటేశ్వర్లు సంయుక్తంగా మోకాళ్ళ కృష్ణ ను గెలిపించడానికి శతవిధాల కష్టపడినప్పటికీ ప్రజల నిరాదరణకు గురి కావడం శోచనీయంగా భావించవచ్చు. విప్లవ పార్టీలు వేరువేరుగా ఐక్యంగాను పనిచేసినప్పటికీ ఇల్లందు ప్రజల నిరాదరణ కు కారణాలు అనేకంగా ఉన్నాయి. ఆనాడు ప్రభుత్వంలో ఉన్న రాజకీయ స్వార్థపరులు న్యూ డెమోక్రసీ పార్టీ చేతిలో నుండి అసెంబ్లీ సీటును లాక్కునేందుకు కుయుక్తులు కుట్రలు పన్ని ఇల్లందు నియోజకవర్గ గ్రామీణ ప్రాంతంలో న్యూ డెమోక్రసీ పట్టున్న గుండాల మర్కోడు లాంటి ప్రాంతాలను పినపాక నియోజకవర్గంలో కలపడం తొ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీకి తల లేని మొండింగా మిగతా మండలాలు మిగిలిపోయాయి. దీనికి నిరసనగా ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు,ప్రజలు ప్రజాస్వామ్యవాదులు విపక్ష పార్టీలు, న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు ఉదృతంగా నిరసనలు ధర్నాలు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. దీంతో న్యూ డెమోక్రసీ పార్టీకి ఓట్ల శాతం తగ్గింది. దానికి తోడు అన్నట్లుగా న్యూ డెమోక్రసీ విప్లవ పార్టీల మధ్య చీలకలు రావడంతో అగ్నికి ఆజ్య పోసినట్టుగా పార్టీ నాయకత్వం పార్టీ చీలికలు పీలికలుగా మారిపోయింది. చీలిపోయిన విప్లవ పార్టీలు మరల ఐక్యం కావలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు భావిస్తున్నారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికలలో ప్రజాపంద, రెండు విప్లవ పార్టీలు వేరువేరుగా అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసినప్పటికీ మూడు పార్టీల మొత్తంగా కలిపి నాలుగు వేల ఓట్లు కూడా దాటని పరిస్థితి నెలకొనడం ఆశ్చర్యకరంగా ప్రజలు భావిస్తున్నారు. ప్రజల నిజమైన గొంతుకులైన విప్లవ పార్టీలు గతంలో కంటే భిన్నంగా వ్యవహరించడం ప్రజలతో మమేకమై ప్రజా ఉద్యమాలను నిర్మించకపోవడం, నిరంతరంగా సమస్యలపై ప్రజా ఉద్యమాలను చేపట్టకపోవడం ప్రజల విశ్వాసాన్ని చూరగొనలేదనె దని వివక్షాలు పేర్కొంటున్నాయి. కొమరం, బోడు నూతన మండలాలుగా ఏర్పాటు, ఇల్లందు నూతన రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు విషయమై కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో ఏర్పాటు చేస్తామని మాట ఇచ్చారు కనుక ఇప్పటికైనా ఉమ్మడి విప్లవ కమ్యూనిస్టు పార్టీలు , వామపక్ష పార్టీలు, మిగతా పార్టీలు పోరాడి రెవెన్యూ డివిజన్ మండలాలు ఏర్పాటు కోసం కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఏది ఏమైనప్పటి కి విప్లవ పార్టీల గత పూర్వ వైభవాన్ని పునరుద్ధరించుకోవలసినఆవశ్యకత ఎంతైనా ఉంది. గత చరిత్రను ప్రస్తుత పరిస్థితిని అంచనా వేసుకుంటే విప్లవాల పురిటి గడ్డ పిడికిలి సడలిందని చెప్పవచ్చు.

# నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి



**-సిపిఎం భద్రాచలం డివిజన్ కో కన్వీనర్ కారం పుల్లయ్య**

చర్ల/దుమ్ముగూడెం , సూర్య (మేజర్ న్యూస్)– దుమ్ముగూడెం మండలం పౌవులూరిపేట, భీమవరం గ్రామలలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మునిగిన పంట పొలాలు పర్యటన చేయడం జరిగింది, మండల అగ్రికల్చర్ అధికారి దృష్టికి కూడా తీసుకొని పంటలకు జరిగిన నష్టాన్ని అంచనా వేయటం జరిగింది, అనంతరం సిపిఎం భద్రాచలం నియోజకవర్గ కో కన్వీనర్ కారం పుల్లయ్య మాట్లాడుతూ గత నాలుగు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాల కారణంగా రైతులు పండించిన పంటలు తడిసిన వరి ధాన్యం, పత్తి, మిర్చి, అపరాలు ఇంకా మొదలగు పంటలు నీళ్లలో తేలాడుతున్నటువంటి పరిస్థితి ఏర్పడింది అని రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నష్టపోయిన రైతులకు ఎకరానికి 50వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు, అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని అన్నారు, అదేవిధంగా నష్టపోయిన పంటలను పరిశీలించడం ఆ గ్రామాలు రైతుల తడిసిన ధాన్యాన్ని పత్తి ఎటువంటి తరుగు లేకుండా ప్రభుత్వం రేట్లు అనుగుణంగా కొనుగోలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు, వెంటనే భద్రాచలం నియోజవర్గం లో ఉన్న వాజేడు వెంకటాపురం చర్ల దుమ్ముగూడెం అన్ని మండలాల్లో అగ్రికల్చర్ అధికారులు మునిగిన గ్రామాలకు వెళ్లి సర్వే చేయాలని ఆ విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులు అప్పులు తెచ్చి ఎరువులు పురుగు మందులు పెట్టుబడి పెట్టిన పంట చేతికొచ్చి తర్వాత మిచౌంగ్ తుఫాన్ వచ్చి సర్వనాశనం చేసిందని దీనికి ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు, లేదంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు సరియం ప్రసాద్, సొసైటీ డైరెక్టర్ ఉబ్బా భద్రయ్య, సరియం సీతారామయ్య, మచ్చా చిన్న మారయ్య, సోయం జోగారావు, పుల్లయ్య, చంటి, పూణెం మారయ్య, సాయి కిరణ్, సుబ్బయ్య, రాంబాబు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# నేడే జిల్లాలో గెలిచిన ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం






**-ప్రధమ అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొంటున్న ఎమ్మెల్యేలు**
**-ముగ్గురు కాంగ్రెస్, ఒకరు సిపిఐ, ఒకరు బిఆర్ఎస్**



కొత్తగూడెం, (సూర్య మేజర్ న్యూస్)–అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని 5గురు ఎమ్మెల్యేలు శనివారం జరుగుతున్న తొలి అసెంబ్లీ సమావేశాల సంధర్భంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రుల ప్రమాణ స్వీకార అనంతరం కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మధినాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తొలిసారిగా అసెంబ్లీ సమావేశాలు నిర్వహించేందుకు నిర్ణయం జరిగింది. ఈ సమావేశాల్లో కొత్తగూడెం నుండి కాంగ్రెస్ పొత్తులో విజయం సాధించిన సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఇల్లందు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోరం కనకయ్య, పినపాక కాంగ్రెస్ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్ల్వు, అశ్వరావుపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, జిల్లాలో గెలిచిన ఏకైక బిఆర్ఎస్ ఎమ్మెల్యే డాకర్ట తెల్లం వెంకట్రావు లు ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి జిల్లా నుండి కాంగ్రెస్, సిపిఐ, బిఆర్ఎస్ పార్టిలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్ళేందుకు ప్రయాత్నాలు కొనసాగుతున్నాయి. ప్రధానంగా కొత్తగూడెం నుండి విజయం సాధించిన కూనంనేని సాంబశివరావు అసెంబ్లీలోని 119 మంది ఎమ్మెల్యేలలో ఆయన ఒక్కరే స్పెషల్ ఎట్రాక్టువ్ గా కనిపించనున్నారు.

# వర్షానికి కూలిన ఇల్లు

**– నిరాశ్రయులైన వృద్ధులు.**
**– రూ, 5 వేలు ఆర్థిక సాయం అందించిన వెంకట్రావుపేట గ్రామ యూత్ సభ్యులు.**
**– కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 25 కేజీల బియ్యం, నగదు వితరణ**

పినపాక, సూర్య (మేజర్ న్యూస్) – ఇటీవల తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో పినపాక మండలం వెంకట్రావు పేట గ్రామానికి చెందిన కొయ్యల కుమారస్వామి ,వెంకటలక్ష్మి అనే వృద్ధులు ఇల్లు కూలి నిరాశ్రయులయ్యారు. దీంతో స్పందించిన స్థానిక యూత్ సభ్యులు ఏడూళ్ళ బయ్యారం ఎస్ ఐ నాగుల్ మీరా ఖాన్ సహకారంతో వృద్ధులకు రూ,5 వేలు ఆర్థిక సాయం అందించారు. యూత్ సభ్యులు స్పందించిన తీరు పట్ల ఎస్ ఐ నాగుల్ మీరా ఖాన్ అభినందించారు. ఏ గ్రామంలోనైనా గ్రామ సమస్యల పట్ల సహృద్భావంతో స్పందించే యువత ఉండటం గొప్ప విషయం అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 25 కేజీల బియ్యం, కొంత అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుమారస్వామి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గట్ల శ్రీనివాస్ రెడ్డి, గంగిరెడ్డి సంజీవరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, మాజీ సర్పంచ్ సింహారావు, పురుషోత్తం, కొప్పుల లక్ష్మణ్, ప్రవీణ్, రామనాథం, తిరుపతిరావు, స్థానిక యూత్ సభ్యులు పాల్గొన్నారు.



# ఉప్పుసాక ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన పిఓ



బూర్గంపాడు సూర్య( మేజర్ న్యూస్)మండల పరిధిలోని ఉప్పుసాక గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను శుక్రవారం భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీకై జైన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆశ్రమ బాలుర పాఠశాలలో అమలుచేస్తున్న వేదిక్ మ్యాథ్స్ తరగతులను పరిశీలించారు. విద్యార్థులు వేదగణితం నేర్చుకుంటున్న విధానాలను విద్యార్థులతో సంభాషించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో ఇద్దరు గణిత ఉపాధ్యాయులు తరగతి గదుల్లో బోధన సమయంలో లేకుండా వేరే ప్రాంతంలో ఉండటాన్ని గమనించి వారిని మందలించారు. ఉపాధ్యాయులందరు టైం టేబుల్ ప్రకారం ప్రకారం తమకు కేటాయించిన తరగతుల్లో బోధన చేయకుండా ఇతర పనుల్లో ఉంటే తీవ్రమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హెచ్ఎం ఎ.కృష్ణను పాఠశాలలో విద్యార్థులకు మంచి విద్యను అందించి రానున్న పరీక్షలలో విద్యార్థులందరు 10 తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డిప్యూటీ డైరెక్టర్ పి.మణెమ్మ, ఆశ్రమ ఉపాధ్యాయులు ఉన్నారు.

# కోతకు గురైన పాములేరు వాగుకు రిటర్నింగ్ వాల్ నిర్మించాలి

**– సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య డిమాండ్**

ములకలపల్లి, సూర్య(మేజర్ న్యూస్) –
పాల్వంచ దమ్మపేట రహదారి ములకలపల్లి మండలం మాధారం గ్రామ సమీపంలో బ్రిడ్జి దగ్గర పాములేరు వాగు పొంగి ప్రవహించవలన రోడ్డు కోతకు గురై రోడ్డు పూర్తిగా ద్వంసం అయ్యే ప్రమాదం ఉన్నదని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. శుక్రవారం ములకలపల్లి మండలం లో తుపాను కారణంగా నష్టపోయిన రహదారులు పరిశీలించారు.
నిత్యం రద్దీగా ఉంటూ తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలకు సరుకులు రవాణా చేసే వేలాది మంది ప్రజలను చేరవేసే ప్రధాన రహదారి గా ఉన్న రోడ్డు కు రక్షణగా బ్రిడ్జి ని ఆనుకొని గోడనిర్మించడం ద్వారా రోడ్డు కోతకు గురికాదని సంబందిత అధికారులు స్పందించి వెంటనే పనులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, పార్టీ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, నాయకులు వూకంటి రవికుమార్, చనగాని వినోద్, సురేందర్, వెంకటేశ్వర్లు. తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి..





అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్).
సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు ప్రియాంక సూచించారు. మండల పరిధిలోని పెద్దిరెడ్డిగూడెం పంచాయతీ టీడీ బంజర గ్రామంలో శుక్రవారం ఎర్రగుంట పిహెచ్సి ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు ప్రియాంక, తన్మయ్, జ్వరం దగ్గు జలుబు లక్షణాలతో పాటు అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరీక్షించి, రక్త నమోనాలు సేకరించి అవసరమైన వారికి ఔషధాలు పంపిణీ చేసి ఆరోగ్య సూత్రాలు పై అవగాహన కల్పించారు . అనంతరం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి రమేష్ తో కలిసి వైద్య సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ ఫ్రైడే- డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షంతో వాతావరణం లో మార్పులు జరిగాయని చలి ప్రభావం ఎక్కువగా ఉంటుందని, జ్వరం, దగ్గు, జలుబు, గొంతు నొప్పి లాంటి లక్షణాలు ఉంటే ప్రభుత్వ వైద్యశాలకు వచ్చి పరీక్షలు చేయించుకొని వైద్యుల సలహాలు మేరకు తగిన ఔషధాలు తీసుకోవాలని, ఇంటి పరిసరాల్లో మురికినీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు . ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పూలమ్మ, విజయలక్ష్మి, కృష్ణయ్య, జ్యోతి, ఆశాలు నజీమా లక్ష్మి, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యావ్యవస్థకే కొత్తదనాన్ని పరిచయం చేయడమే మాదిరి పాఠ్యాంశాల లక్ష్యం



పినపాక సూర్య (మేజర్ న్యూస్)- సర్కార్ బడులు కార్పొరేట్‌కు దీటుగా నిలుస్తున్నాయని , విద్యార్థులకు మెరుగైన బోధన అందుతున్నదని కాంప్లెక్స్ హెడ్మాస్టర్ నాగయ్య అన్నారు. శనివారం పినపాక మండలం బయ్యారం కాంప్లెక్స్ లో రెండవ మాదిరి పాఠ్యాంశాలను ఉపాధ్యాయుల చేత బోధించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాల పుష్పలత తెలుగు పాఠాన్ని చక్కగా బోధించారు. పాఠ్యాంశాల బోధనలో ప్రత్యేకతను చాటుతూ విద్యావ్యవస్థకే కొత్తదనాన్ని పరిచయం చేయడమే మాదిరి పాఠ్యాంశాల లక్ష్యమని ఉపాధ్యాయురాలు పుష్పలత అన్నారు. ఆంగ్లంపై, తెలుగు పైన స్టూడెంట్స్‌కు ఆసక్తి కలిగేలా సులభంగా అర్థమయ్యే రీతిలో బోధన కొనసాగిస్తున్నారు. సొంత అద్భుతాలతో బోధనా శైలితో ఆకట్టుకుంటున్నారు. కానున్నాయి.మూసధోరణి పాఠ్యాంశాల బోధనకు స్వస్తి పలుకుతూ ఉపాధ్యాయులు నూతన ఒరవడికి నాంది పలుకుతున్నారు . ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పంట నష్టాన్ని వెంటనే సర్వే చేయాలి



అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్) -అకాల వర్షానికి నష్టపోయిన రైతుల పంటలను సర్వే చేసి ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని సిపిఐఎంఎల్ ప్రజాపంథా నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలో మీచౌంగ్ తుఫాన్ ప్రభావంతో పడిన భారీ వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. నష్టపోయిన రైతులపంటలు మిర్చి, వరి, మొక్కజొన్న, పత్తి మొదలగు పంటలను వ్యవసాయం అదికారులచే సర్వే చేపట్టి ప్రభుత్వం వెంటనే నష్టపోయిన రైతులను నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. వెంటనే పంట నష్టాన్ని ప్రభుత్వ అధికారులు పరిశీలించి రైతులను ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం రైతులను ఆదుకోకుంటే దశల వారీగా ఉద్యమాలను చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా కార్యదర్శి కల్లూరి కిషోర్, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అమర్లపూడి రాము తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణ పోటీ పరీక్షలకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోండి

- ఎంపిడీవో చంద్రశేఖర్



పినపాక, సూర్య (మేజర్ న్యూస్) - ఐటీడీఏ ఆధ్వర్యంలో స్టాఫ్ సెలక్షన్ కమిషన్ జనరల్ డ్యూటీ కానిస్టేబుల్ పోస్టుల్లో ఎంపిక కు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు పినపాక ఎంపీడీవో చంద్రశేఖర్ తెలియజేశారు. శుక్రవారం పినపాక ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ పీఓ ప్రదీప్ జైన్ ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. కనీసం పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన గిరిజన విద్యార్థిని, విద్యార్థులు ఈ శిక్షణకు అర్హులని వివరించారు. ఈనెల 12లోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని, ఇది వీలుకాని విద్యార్థిని, విద్యార్థులు ఖమ్మం, భద్రాచలం, ఇల్లెందు వైటీసీలను సంప్రదించాలని సూచించారు. ఈ అవకాశాన్ని గిరిజన యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కస్తూర్బా గాంధీ పాఠశాలను తనిఖీ చేసిన ప్యానల్ తనిఖీ బృందం..





అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - కస్తూర్బా గాంధీ విద్యార్థినిలకు నాణ్యమైన విద్య అందించాలని ప్యానల్ తనిఖీ బృందం లీడర్, నోడల్ అధికారి, ఎర్రగుంట జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆనంద్ కుమార్ సూచించారు.
మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల కాలేజీని శుక్రవారం ప్యానల్ తనిఖీ బృందం లీడర్ పర్యవేక్షణలో 17 మంది తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు పాఠశాలలోని పలు రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులకు విద్యాబోధన, డిజిటల్ తరగతులు, మెనూ ప్రకారం ఆహారం, క్రమశిక్షణ, విద్యార్థినిల నోటుబుక్స్, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషనల్ దేవసేన ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాల తనిఖీల్లో భాగంగా అన్నపురెడ్డిపల్లి కస్తూర్బా గాంధీ పాఠశాలను అన్ని విభాగాల్లో తనిఖీ చేశామని, నమోదు చేసుకున్న అంశాలను ఉన్నతాధికారులు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లెక్చరర్లు, ఎర్రగుంట- రాజాపురం- అన్నపురెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



## తడిచిన ధాన్యాన్ని పరిశీలించిన మెచ్చా

అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్)-నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు శుక్రవారం తుఫాన్ ప్రభావంతో మండలంలో తడచిన ధాన్యాన్ని, దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. మండలంలోని ఊట్లపల్లి, జమ్మిగూడెం గ్రామాల్లో పర్యటించి కొనుగోలు కేంద్రాల్లో తడచిన ధాన్యాన్ని, కల్లాల్లో తడచిన ధాన్యాన్ని, ఇతర పంటను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ప్రభుత్వం రైతుల వివరాలు సేకరించి నష్టపరిహారం అందేలా చూడాలన్నారు. నష్టపోయిన రైతులకు త్వరగా నష్టపరిహారం అందేవిధంగా చూడాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుఎస్ ప్రకాషరావు, సోయం వీరభద్రం, దమ్మపేట జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, నారం రాజశేఖర్, దారా యుగంధర్, గుడవర్తి వెంకటేశ్వరావు, మోహన్‌రెడ్డి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఓడినా, గెలిసిన అనునిత్యం మీ వెంటే ఉంటా

## –మాజీ యం యల్ యే సండ్ర

**కల్లూరు సూర్య న్యూస్ డిసెంబర్ (8) :**

చేపట్టిన అభివృద్ధి పనులు అన్ని ఇప్పుడు ప్రారంభోత్సవాలకు సిద్ధంగా ఉన్నాయి.నియోజకవర్గంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఎన్నికల కోడ్ వల్ల 2,500 పెండింగ్ లో ఉన్నాయి. రాజకీయలకు అతీతంగా మేం అందరికీ చెక్కులు ఇచ్చాం, మీరు అలానే ఇవ్వాలని కోరుతున్నాం.అధికార పక్షంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా, ఎల్లప్పుడూ ప్రజల పక్షమే : ఎమ్మెల్యే సండ్ర పట్టణం లోనీ స్థానిక నాయకులు బొప్పన రామారావు నివాస గృహంలో జరిగిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమావేశం లో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ,జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో గెలుపు ఓటములు అనేవి సహజం, గత 15 సంవత్సరాలనుండి సత్తుపల్లి నియోజకవర్గం లో 3 సార్లు ఎమ్మెల్యే గా మీ అందరి ఆదరాభిమానాలతో గెలిపొందాను., నిత్యం మీ మధ్యనే ఉంటూ నియోజకవర్గం లో అన్ని రంగాల్లో చేసిన అభివృద్ధి పనులు ప్రారంభోత్సవాలకి సిద్ధంగా ఉన్నాయి, నియోజకవర్గం లో ముఖ్యమంత్రి సహాయ నీదికి పెట్టిన హాస్పటల్ బిల్లులు ఎలక్షన్ కోడ్ వల్ల 2500 పెండింగ్ లో ఉన్నాయి., వాటిని ఆయా బాధిత కుటుంబాలకు రాజకీయలకు అతీతంగా ఇవ్వాలని కోరారు., బి అర్ ఎస్ ప్రభుత్వంలో సంక్షేమ కార్యక్రమాలు కూడ రాజకీయ వివక్ష లేకుండా అందరికీ అందే విధంగా కృషి చేశానని , ఇప్పుడు వచ్చిన నూతన ప్రభుత్వం కూడ అదే విధంగా రాజకీయాలకు అతీతంగా పని చేసి, నూతన ఎమ్మెల్యే కూడ అదే విధంగా పని చేస్తారని ఆశిస్తున్నాననీ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కి కాలుకి గాయం అయి సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. వారు ఆ కలియుగ దైవం తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో, మరియు యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులతో త్వరగా కోలుకోవాలని కాంక్షించారు.నా రాజకీయ జీవితంలో ఎన్నో వడిదొడుకులు చవి చూశానని, గెలిస్తే పొంగిపోయేది లేదు, ఓడినంత మాత్రాన కుంగిపోయేది లేదని, ప్రజా తీర్పుని తప్పనిసరిగా గౌరవిస్తామని అన్నారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, నేను ఎనాడు రాజకీయ ధర్పం ప్రదర్శించలేదని అన్నారు.పాలక పక్షంలో



ఉన్నా , ప్రతిపక్షంలో ఉన్నా ఎప్పుడు ప్రజల పక్షమేనని, నా నిరంతర తపన సత్తుపల్లి నియోజకవర్గ ప్రజల అభివృద్ధి సంక్షేమం పైనే ఉంటుందని అన్నారు. ఇకపై కూడా సత్తుపల్లి నియోజకవర్గ కేంద్రంగానే నా రాజకీయ కార్యక్రమాలు కొనసాగుతాయని, పార్టీకి చెందిన ప్రతి నాయకుడికి, కార్యకర్తకు, అభిమానులకు, వారి కష్ట సుఖాల్లో అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమం లో, పట్టణ పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లాలోనే మొదటి సారి ఘనంగా యస్.బి.ఐ.టి.లో విద్యార్థులకు

## వివిధ ప్రముఖ బహుళజాతి కంపెనీ హెచ్. ఆర్‌లతో ముఖాముఖి

**సూర్య మేజర్ న్యూస్**

స్థానిక యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నాడు ఖమ్మం జిల్లా చరిత్రలోనే మొట్ట మొదటి సారి ఘనంగా వివిధ బహుళజాతి కంపెనీ ప్రతినిధులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.తమిళనాడుకు చెందిన ఐటిసి అకాడమీతో కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగా వారు ఈ కార్యక్రమాన్ని కళాశాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ఒక కంపెనీలో ఉద్యోగం రావాలంటే ఎలాంటి తర్ఫీదు అవసరం, కమ్యూనికేషన్ స్కిల్స్ ఎలా పెంపొందిం చుకోవాలి, ఇంటర్వ్యూస్కిల్స్ మరియు మిగతా ఉద్యోగులతో ఎలా మెలగ –ాలి, ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్, మొదలగు అంశాల మీద 'క్లుప్తంగా తర్ఫీదు ఇవ్వడం జరుగనుందని అన్నారు. ఈ ముఖాముఖి కార్యక్ర మానికి హెచ్.సి.యల్ కంపెనీ నుండి అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శివప్రసాద్, సర్వీస నవ్ కంపెనీ నుండి డైరెక్టర్ జి. భాస్కర్, టీ.సి.యస్. కంపెనీ నుండి రీజియన్ హెడ్ సి.హెచ్. రిచర్డ్ కింగ్, బిర్లా సాఫ్ట్ కంపెనీ



నుండి ఐ.టి. హెడ్ అబువ్ బెకర్ మొదలగు వారు హాజరు అయ్యి, విద్యార్థులకు వివిధ అంశాల మీద ఉన్న సందేహాలను క్లుప్తంగా వాటికి సంబంధించిన సమాధానాలను వివరించనునట్లు తెలిపారు. కావున ఈ మహత్తర కార్యక్రమంలో అధిక సంఖ్యలో కళాశాల విద్యార్థులు పాల్గొని, వాళ్ళ సందేహాలను నివృత్తి చేసుకొని, సాఫ్ట్వేర్ రంగంలో తమ ప్రతిభను కనబరచి ఉన్నత స్థానాలకు అధిరోహించాలని తెలిపారు.

# మిచాంగ్ తుఫాన్ వల్ల దెబ్బతిన్న పంటల పరిశీలన



**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్ ):**

మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన పంట పొలాలను శుక్రవారం నాడు వైరా వ్యవసాయ సంచాలకులు వి.బాబురావు సందర్శించారు. మండలంలోని రాయమాదారం, టివిల్ పేట, ఏన్కూర్, నాచారం, జన్నారం గ్రామాలలోని పంట పొలాలను పరిశీలించారు. రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలను తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏ నరసింహారావు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో గెలుపు, ఓటమిలు సహజం...

## –ప్రజా తీర్పును గౌరవిస్తాం..., –పార్టీకి ద్రోహం చేసిన వారిని క్షమించేది లేదు..

## –ప్రజా సమస్యల పైన పోరాడేది ఎర్రజెండా నే.., –సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం..



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

ఎన్నికలలో గెలుపు ఓటములు సహజమైనని, ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పద్మా రెడ్డి భవనంలో జరిగిన సిపిఎం మండల స్థాయి జనరల్ బాడీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తామని, ఎన్నికల్లో సహజంగా గెలుపోవటంలో ఉంటాయని, సిపిఎం నిరంతరం ప్రజల పక్షాన ఉంటుందని ఏ పార్టీ గెలిచిన ప్రజల కష్టాలు ఏమి పోవు ,ప్రజా సమస్య ఉన్నంతకాలం ఎర్రజెండా పార్టీ ఉంటుందని, ఎర్రజెండా పార్టీ నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు నిర్వహిస్తుందని, గెలుపుకు పొంగెది లేదు ,ఓటమికి కృంగిపోయేది ఏమీ లేదని, ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వారు తరుపున పోరాడే జెండా సిపిఎం జెండానే ఉంటుందని, అదే నిరంతర ప్రక్రియని నిరంతరం కొనసాగుతుందని, ప్రజలు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తామని తెలిపారు.రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ కాంగ్రెస్ పార్టీని అభినందించారు. గడిచిన తొమ్మిది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం అప్రజాస్వామికంగా వ్యవహరించిందని, ఇది ప్రజలు గ్రహించి బిఆర్ఎస్ ప్రభుత్వం ఓటించి, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అవకాశం ఇచ్చారని, ఈ అవకాశాన్ని కాంగ్రెస్ పార్టీ ఉపయోగించుకొని ప్రజలకు మంచి చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వం అవలంబించిన అప్రజాస్వామిక విధాలను అవలంబిస్తే,గత ప్రభుత్వానికి ఏ పరిస్థితి ఏర్పడిందో, అదే పరిస్థితి ఈ ప్రభుత్వానికి కూడా ప్రజలు తీర్పునిస్తారని ఆయన తెలిపారు. మొన్న జరిగిన ఎన్నికలలో రాష్ట్రవ్యాప్తంగా , ముఖ్యంగా పాలేరు నియోజకవర్గం ఎక్కువుగా డబ్బు ప్రభావం కొనసాగిందని, ఒక్కొక్క ఓటుకి మూడు, నుంచి నాలుగు వేల రూపాయలు, ఇచ్చి ఓట్లను కొనుగోలు చేశారని, ఈ ధన ప్రవాహం ప్రజాస్వామ్యానికి హానికరమని అన్నారు. అక్కడక్కడ పార్టీలకి ద్రోహం చేసిన వ్యక్తులను క్షమించేది లేదన్నారు. పార్టీ కోసం నిరంతరం శ్రమించిన వ్యక్తులకు ఆయా గ్రామ శాఖలకు ధన్యవాదాలు తెలిపారు. మల్లెల సన్మతరావు, అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం పాలేరు డివిజన్ ఇంచార్జ్ బండి రమేష్, మండల ఇన్చార్జి బుగ్గవీటి సరళ ,మండల కార్యదర్శి యడవల్లి రమణారెడ్డి, తోటకూరి రాజు, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు ఎర్రబోయిన భారతి, జోన్ కన్వీనర్లు, మండల కమిటీ సభ్యులు, గ్రామ శాఖ కార్యదర్శులు ,సీనియర్ నాయకులు, పార్టీ ముఖ్య సభ్యులు, పాల్గొన్నారు.

# తెలుగు కళాసాహిత్య సభలకు గోపిశెట్టికి ఆహ్వానం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాలకు గోపిశెట్టి వెంకటేశ్వరావుకి ఆహ్వానం పలికారు. పెనుబల్లి మండలం రంగారావు బంజర గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు గోపిశెట్టి వెంకటేశ్వరావు కి ప్రపంచంలో అతిపెద్ద సాహిత్య సాంస్కృతిక శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో 16, 17తేదీలలో ఏపీలోని పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో 30 గంటల పాటు నిరంతరంగా నిర్వహిస్తున్న తెలుగు మహాసభలలో గోపిశెట్టి వెంకటేశ్వరరావు పాల్గొంటున్నారు. గతంలో రాష్ట్ర, జాతీయ స్థాయిలలో కవితా మహాసభలలో పాల్గొని తన ప్రతిభను చాటి ప్రశంస పత్రాలు అందుకున్నారు. పెనుపల్లి మండల కళా పోషకులు గోపిశెట్టికి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.


ప్రమాణ స్వీకార మహోత్సవ
శుభాకాంక్షలు
ఎస్.కె సాబీర్ పాషా
సి.పి.ఐ జిల్లా కార్యదర్శి
భద్రాద్రి కొత్తగూడెం
కొత్తగూడెం నియోజకవర్గ శాసన సభ్యులుగా
నేడు ప్రమాణ స్వీకారం చేస్తున్న
కూనంనేని సాంబశివరావు గారికి
ఇవే మా హార్థిక శుభాకాంక్షలు
కూనంనేని సాంబశివరావు
సిపిఐ రాష్ట్ర కార్యదర్శి
కొత్తగూడెం నియోజకవర్గ శాసన సభ్యులు
తాటిపల్లి శంకర్ బాబు
వసుంధర, సుమంగళి షాపింగ్ మాల్,
ఎంజి రోడ్, కొత్తగూడెం
ఎం ఏ నయీమ్ ఖురేషి
టిపిసి మైనారిటీ వైస్ చైర్మన్,
కొత్తగూడెం
పల్లపోతు సాయిబాబా
పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు,
యునైటెడ్ మర్చంట్ అసోసియేషన్ కార్యదర్శి
కొత్తగూడెం
బాణోత్ గోవింద్ - లక్ష్మి
సర్పంచ్ - ఎంపిటిసి,
విద్యానగర్ కాలనీ, చుంచుపల్లి
వాసిరెడ్డి మురళి
చుంచుపల్లి మండల కార్యదర్శి
మునిగడప పద్మ
10వ వార్డ్ కౌన్సిలర్ (సిపిఐ),
కొత్తగూడెం మున్సిపాలిటీ
తోట దేవి ప్రసన్న
జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు
భద్రాద్రి కొత్తగూడెం
వనమా రాము
కాంగ్రెస్ నాయకులు
పాల సత్యనారాయణ రెడ్డి
కాంగ్రెస్ నాయకులు
చీకటి కార్తీక్
కాంగ్రెస్ నాయకులు
ప్రొ॥ పసుమర్తి శ్రీనివాస్, శ్రీనివాస జ్యూయలరీ, ఎం.జి రోడ్, కొత్తగూడెం